



# రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- ప్రజా వ్యతిరేక బిఆర్ఎస్, బిజెపిలను ఓడించాలి
- కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు శ్రీరామ రక్ష
- బి బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య
- పల్లపు వెంకన్న ఆధ్వర్యంలో 19వ వార్డులో విస్తృత ప్రచారం
- భారీ సంఖ్యలో హాజరైన మహిళలు, యూత్ నాయకులు



**కొత్తగూడెం, మే07(కెరటం ప్రతినిధి)**

మిత్ర పక్షాల అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపు కోసం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు ఇంచార్జ పల్లపు వెంకటేశ్వర్లు(వెంకన్న) ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కాన్వాసింగ్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బి బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాయల శాంతయ్య మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామ రెడ్డికి ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. దేశంలో బిజేపితో ప్రమాదం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశానికి శ్రీరామ రక్ష అన్నారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. మేము అధికారంలోకి వస్తే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామిని ఇచ్చి, హామీని అమలు చేయకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, ఉన్న ఉద్యోగాలనే పీకేస్తున్నారు అన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసరాలు ధరలను పెంచి ప్రజలపై మోయలేని భారాలను మోపింది అన్నారు. విదేశీ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తెస్తే ఒక్కొక్కరి ఎకౌంట్లో 15 లక్షలు వేయవచ్చును అని చెప్పిన మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత నల్ల దనాన్ని తేకపోగా విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, ఇలాంటి 28 మంది 10 లక్షల కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోతే నరేంద్ర మోడీ వారి మీద ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఒక్క విజయ్ మాల్యా తప్ప అందరూ గుజరాత్ రాష్ట్రానికి చెందిన వారే అన్నారు. కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా ముద్ర వేస్తూ తప్పుడు కేసులు బనాయిస్తూ జైళ్లలో నిర్బంధిస్తున్నారన్నారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి కులాల మధ్య, మతాల మధ్య, తెగల మధ్య చిచ్చు పెడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కులకు భంగం కలిగిస్తున్నారు అన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్నే మారుస్తామని బహటంగానే చెబుతున్నారని అన్నారు. ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కుల కోసం మతోన్మాద ఫాసిస్టు బిజెపిని, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మళ్లీ తెలంగాణలో రాజకార్ల పాలన

- 4 నెలల్లో 4 దిక్కుల దాడులు పెరిగాయి.
- ఎస్టీ యువకుడిపై పాతబస్తీ మూక దాడిపై అందెల శ్రీరాములు ఆగ్రహం
- నిమ్స్ ఆస్పత్రిలో బాధితుడికి పరామర్శ



**హైదరాబాద్, మే07(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోనే తెలంగాణ వ్యాప్తంగా ఓ వర్గం హిందూవులపై దాడులకు దిగుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్ చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మొన్న బీఎన్ రెడ్డి సాగర్ కాంప్లెక్స్ వద్ద పండ్లు అమ్మే పాతబస్తీకి చెందిన గంజాయి మూక దాడిలో తీవ్రంగా గాయపడిన గుర్రంగూడకు చెందిన సబావత్ రాజు నాయక్‌ను నిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాములు అందెల మాట్లాడుతూ... మూక దాడిని తీవ్రంగా ఖండించారు. ఓ వర్గం ఆటవిక చర్యలకు పాల్పడుతున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడటం లేదని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో మతోన్మాదులు రెచ్చిపోతున్నారని.... అందుకు నిదర్శనమే మొన్న కర్ణాటకలో విద్యార్థిని హత్య అన్నారు. రేవంత్ బాబా వచ్చాక... ఉప్పల్ చంగి చర్లలో హోళీ వేడుకల్లో దేవుడి పాటలు పెట్టుకున్న మహిళలు, గర్భిణులు, చిన్నారులపై మైనార్టీ వర్గం చేసిన దాడులను అందెల శ్రీరాములు గుర్తు చేశారు. మంచిర్యాలలో హనుమాన్ మాలధారణలో ఉన్న చిన్నారిని బడిలోకి రానివ్వలేదన్నారు. ఇలా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చాక నాటి బీఆర్ఎస్, రాజకార్ల పాలనను కొనసాగిస్తున్నాయని మండిపడ్డారు. హిందూవులంతా తిరగబడి అల్లరి మూక లను తరమి కొడతామని హెచ్చరించారు శ్రీరాములు యాదవ్.బాధిత రాజు కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులను ఓదార్చారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు అందెల. ప్రభుత్వం రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం, ఆస్పత్రి ఖర్చులు భరించాలని శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. నిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించిన వారిలో బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, గుర్రంగూడ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి సహా బాధితుడి బంధువులు ఉన్నారు.



## ప్రజలందరి గుండెల్లో మోడీ- సంగీతారెడ్డి

**హైదరాబాద్, మే07(కెరటం ప్రతినిధి)**

దేశంలోని ప్రతి ఒక్కరి గుండెల్లో నరేంద్ర మోడీ నిలిచిపోయారన్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి సతీమణి కొండా సంగీత రెడ్డి. మంగళవారం ఉదయం వికారాబాద్ పట్టణంలోని ఓల్డ్ గంజ్ ప్రాంతంలో తన భర్త గెలుపుని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీత రెడ్డి కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు. మే 13న ప్రతి ఒక్కరు స్వచ్ఛం దంగా తరలి వచ్చి పోలింగ్‌లో పాల్గొనాలని కోరారు. మీ అమూల్య మైన ఓటును కమలం పువ్వు గుర్తుపై వేసి రెండు లక్షల ఓట్ల భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని సంగీతా రెడ్డి కోరారు. ఇంటింటి ప్రచారంలో వికారాబాద్ జిల్లాకు చెందిన భారతీయ మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.